వీర్రాజు, రావిపాటి

గంగినీడ్వంశచంద్రికయను రావిపాటివారి వంశావళి

కాకినాడ, 1927

Record no. 786

Vīrrāju, Rāvipāṭi

Gaṅginīḍvaṃśacandrikayanu
Rāvipāṭivāri vaṃśāvaḷi

Kākināḍa, 1927

Record no. 786

వీర్రాజు, రావిపాటి.

గంగినీడ్వంశచంద్రికయను రావిపాటివారి వంశావళి / రావిపాటి వీర్రాజుచే రచియింపబడినది ; ఎ. వి. యస్. శాస్త్రిగారిచేం బరిష్కరించబడినది.- 1. ముద్రణము.- కాకినాడ : కోటమర్తి చినరఘుపతిరావు, 1927.

v. <1   > ;18 cm.

Record no. 786

Vīrrāju, Rāvipāṭi.

Gaṅginīḍvaṃśacandrikayanu Rāvipāṭivāri vaṃśāvaḷi / Rāvipāṭi Vīrrājucē raciyimpabaḍinadi ; E. Vi. Yas. Śāstrigāricēṃ bariṣkariñcabaḍinadi.- 1. mudraṇamu.- Kākināḍa : Kōṭamarti Cinaraghupatirāvu, 1927.

v. <1   > ;18 cm.

Record no. 786

గంగవిధ్వంసన చంద్రిక

చరిత్ర

Sl.no. 518

Acc.no. ~~12937~~
12951

786

శ్రీ

గంగిసీద్వంశచంద్రిక

యను

తాటిపాలగోత్రోద్భవులగు

రావిపాటివారివంశావళి.

మొదటిభాగము.

ఇది

రావిపాటి వీర్రాజుచే

రచియింపఁబడి

రావిపాటివంశీయులచే

ప్రకటింపఁబడియె.

దంగేరు.

ప్రథమముద్రణము 500.

కాకినాడ.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

కాకినాడ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1927.

No. 3

భవాని గ్రంథమాల.

అనుబంధ గ్రంథమాల:—౧

గాంధీకీర్తనలు

గ్రంథకర్త:

కలవటాల జయరామారావు.

ఇది వఱకు వెలువడిన గ్రంథములు.

సువర్ణ కేసరీ కృష్ణసేన

ఇది యొక కల్పిత నవల. డెమ్మీ సైజున సుమారు 200 పుటలు గలిగి సులభశైలిని వ్రాయబడిన చక్కని నవల. కథా కల్పనము అతిచిత్రముగనున్నది. చదువ మొదలిడిన అంత్య మగు వఱకు చదువ బుద్ధిపోడమును. సువర్ణకేసరీ కృష్ణసేనుల కపములను చదివిన జాలికలుగును. చంపకమాలా చంద్ర మల్లుల సాహసకృత్యములను చదివితీరవలసి యున్నది. వెల ఒక రూపాయ మాత్రమే.

గ్రంథకర్త,
కలవటాల జయరామారావు.

కలియుగ దర్పణము

కలిపాతకనిరసనము ! ఖలవిదారక చండశాసనము !

వృద్ధ వివాహములును, అతిబాల్య వివాహములను ఖండించుటకై వ్రాసిన చక్కని నాటకము. సంఘదురాచారములు నిర్భయముగ ఖండింపబడినది. చక్కని పద్యరత్నములతో గ్రంథమంతయు నిండింపబడినది. పద్యములను చదివినచో కడు పుబ్బనవ్వు పుట్టించును. ఆంధ్రభాషయందిట్టి గ్రంథము లెన్నియో లేవు. కొద్దిప్రతులేగలవు. త్వరపడుడు.

గ్రంథకర్త,
కలవటాల జయరామారావు.

శ్రీ

గంగినీడ్వంశచంద్రిక

యను

తాటిపాలగోత్రోద్భవులగు

రావిపాటివారి వంశావళి.

మొదటిభాగము.

ఇది

రావిపాటి వీర్రాజుచే

రచియింపఁబడి

విద్వాన్, ఎ. వి. యస్. శాస్త్రిగారిచే బరిష్కరింపఁబడినది.

దంగేరు.

ప్రథమముద్రణము 500.

కాకినాడ.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే
కాకినాడముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1927.

ఉపోద్ఘాతము.

సీ. శ్రీవిష్ణుపాదరా । జీవభూషితమనః
పేటీయుతులు రావి । పాటివారు
రాజసంస్థానవి । భ్రాజమానపవిత్రా
వరవిమంతులు రావి । పాటివారు
విభుకృపాసంలబ్ధ । విభవభూమండల
పరిపాలకులు రావి । పాటివారు
పాలితధర్మార్థ । వరపురుషార్థన
భామండితులు రావి । పాటివారు
వీతరోషాదిషడ్వర్గ । వీర్యపాప
భారపంకభానులు రావి । పాటివారు
చాదరీవంశపరిపూర్ణ । జలధిచంద్ర
రాజితాజాండకులు రావి । పాటివారు. 1

మ. తరమే యెన్నఁగ రావిపాటికులర । త్నాళిన్ గురూత్కంఠతో
సిరియు న్సంపద గల్గి పండితుల యా । శీర్వాదభాగ్యంబునన్
గరిమం గాంచుచు లోకసన్నుతమహా । గాంభీర్య ధైర్యప్రపూ
ర్ణరమాసంగతిఖ్యాతిఁగాంచు పరమా । నందైక సంధాయినిన్

ఆ. వె. గంగినీని కులజు, । ఘనుఁడు రామరాయ
పౌత్రు, వెంగనార్య । పుత్రు, వీర
రాజు, సుకృతికర్త । రాజశేఖరుఁడు, వాం
ఛాళి, సిరియు నొసఁగి । సాకుఁగాత. 3

ఇట్లు,
విద్వాన్ ఎ. వి. యస్. శాస్త్రి,
కాకినాడ.

శిథిలములైయున్న వ్రాతమూలములందు పూర్వకవు
లెవరో మాపూర్వులు గంగినీడు మొదలగువారిపై వ్రాసిన
పద్యము లీక్రింద వ్రాయుచుంటిని.

శుభం.

సీ. భాసురవరరావి । పాటికులేంద్రుండు
కడు పుణ్యవంతుండు । గంగినీడు
తత్పుత్రుడైనట్టి । ధర్మాత్ముఁ డెంతయు
నారసింహుండను । నరసుతుండు
అమ్మహామహునకు । నాత్మసంజాతులు
పెరుమాళ్ళు మిక్కిలి । పెంపునొందె
రామచంద్రుండును । రాణించు జగ్గప్ప
వెంగన్న శీతన్న । వినుతయశులు
గీ. పుట్టె రేపురు శంభుని । మోములట్లు
వారి ధర్మంబు లెన్నంగ । వశముగాదు
పాండవేయుల బోలిన । భవ్యగుణులు
నిజకులోన్నత పాత్రులు । నెమ్మిమీఱ.
సీ. శ్రీ రావిపాటి సు । మేరుసుధీరులు
వెంగన్న తనయులు । విమలయశులు
వెంకటనరసన్న । వితరణకర్ముండు
నరసన్న జనులెన్న । దొరలమిన్న

శంభుండు అప్పయ్య । జగదేకదాతలు
గుర్వప్ప భూపతి । కుంజరంబు
ఒకరికన్న నొకరు । వంశ పవిత్రులు
పద్మనాయక దొర । ల్భాగ్యనిధులు
శ్రీనాథు పూజలు । చేసి విప్రులనెల్ల
ద్వాదశీవ్రతమున । మోదముగను
అన్నంబు పప్పును । నాజ్యంబు కూరలు
పిండివంటలతోను । పిలచిపెట్టి
తగిన దక్షిణ లిచ్చి । తమలముల్ వస్త్రముల్
గోదాన భూదాన । మాది జేసి
చెరువులు నూతులు । గురుతుగ త్రవ్వించి
తోటలు వేయించి । నేటుగాను
వడుగుల పెండ్లిండ్లు । వసుపత్రోడను జేసి
సప్తసంతానముల్ । సంగ్రహించి
గీ. కీర్తిఁ గైకొన్న మహనీయ । మూర్తు లరయ
పుత్రపౌత్రాభి వృద్ధిం । బొలుపుమీఱ
సకలయాచకబాంధవుల్ । సన్నుతింప
ధరణి వర్ధిల్ల నాచంద్ర । తారకముగ. 2
సీ. డంగేరు పురమందు । దనర వేంచేసిన
మదనగోపాలుని । సదనమునను

అభ్యున్నతంబును । నతిసుందరంబును
నగు ధ్వజస్తంభంబు । నమరియుండు
తద్ధ్వజస్తంభంబు । దగ రావిపాటి శం
కరయ యను మనుజుచేఁ । బ్రకటితముగ
వ్యయవత్సరమ్మున । వ్యవహారవృద్ధికై
సొంపుమీఱఁగఁ బ్రతి । ష్ఠింపఁ బడియె

గీ. అహహా యీతనిసౌజన్య । మంతయొప్పె
అట్టి సుగుణంబు గల్గిన । యతనియశము
అవనియందున చంద్రతా । రార్కముగను
తేజరిలుగాత మిక్కిలి । దివ్యముగను. 8

పీఠిక.

ఆర్యులారా!

కం. శ్రీమంతుఁడు బహుశూరుఁడు
సామంతుఁడు సత్యవ్రతుఁడు । సజ్జనుఁ డుండెన్
క్షేమమున రావిపాడున
శ్రీమాన్యుఁడు గంగినీఁడు । శ్రీహరికరుణన్. 1

ఆ. వె. గంగినీఁడు మొదలు । ఘనులు మాపితరుల
వఱకు నుండు ప్రముఖ । వరులకథను
వరుస దప్పకుండ । వంశావళినిగూడ
వరుస క్రమముగాను । వ్రాయుచుంటి. 2

గీ. కమ్మకులజుఁడు ఘనుఁ డల । గంగినీని
వంశచంద్రిక యనునట్టి । వంశకథను
రాఘవార్పణంబుగ నేను । వ్రాయుచుంటి
వంశ మభివృద్ధి నొంది బల్ । వన్నె గనఁగ. 3

ఆ. వె. బుద్ధిమంతులకును । బురుష శ్రేష్ఠులకును
వందనంబు సేతు । డెంద మలర
తప్పు లున్న నిందు । దయతోడఁ దెల్పిన
దిద్దుకొందు మంచి । బుద్ధితోడ. 4

గీ. ఇట్లు విన్నవించువిధేయుఁ । డిలను రావి
పాటి వెంగన్నదొర యను । భాగ్యయశుని
సుతుఁడ వీరాజకవి యను । సుజనహితుఁడ
గంగినీడ్వంశజుండను । కవివరుండ. 5

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

గంగినీడ్వంశ చంద్రిక.

ఉ. శ్రీపతిని స్తలంచియును । శీఘ్రము మా దగు వంశచంద్రికన్
ఏపుగ వ్రాయఁ బూనితిని । నేవిధినైనను గావ్యపూర్తికి
న్లోపము లెంచకుండఁగను । లోకమునందు బుధాళిమెచ్చఁగ
న్తాపసవర్యమోఘుఁడ । తారకరాఘవచేయుమొక్కెదన్

కం. శ్రీరామునిఁ గరుణాకరు
శ్రీరా మాచ్యుత యనంత । శ్రీహరి యనుచున్
శ్రీరాముని భజియింపుచుఁ
బ్రారంభముఁ జేతు మాదు । వంశచరిత్రన్. 2

కథాప్రారంభము.

సీ. రావిపా డనునూర । రావిపాట్యన్వయ
తాటిపాల్ గోత్రానఁ । దాను బుట్టి
పదియాఱువర్షాల । ప్రాయంబువఱకును
దల్లిదండ్రుల యాజ్ఞ । దాఁటకుండ

శాస్త్రంబులెల్లను । జదివి విద్యల నేర్చి
పండితబిరుదంబు । పడసియుండె
గంగినీఁ డను నర । సింగమై పరగియు
ధైర్యసాహసముల । దాఁచూపె
గీ. శాంతిశమముఖ్యగుణరాశి । సద్గుణుండు
సకలశాస్త్రముల్ చదివిన । సజ్జనుండు
ఇతని సాటిల మానవు । లెవరు గలరు
కాంతిఁ దెచ్చెను గులమునకుఁ । గాదె భువిని. 3
కం. జననీజనకులు దలఁచిరి
తనయునకుం బెండ్లి సేయఁ । దగు నీ డనుచున్
గనియును విప్రుల నప్పుడు
గనుఁ డని పుత్తెంచె వారు । కన్యకకొఱకై. 4
గీ. అంత నొకనాఁడు గంగినీఁ । డలుకఁ జెంది
తల్లిదండ్రులతోఁ దాను । తగవులాడి
యింట నుండంగ నే నొల్ల । నింతనుండి
బ్రతుకుదును జూడుఁ డిఁకముందు । బయట ననుచు. 5
సీ. ఒకనాఁటి నడిరేయి । నొంటిగా లేచియు
నొరులకంటఁ బడక । వెలుపు లేక
ఇల్లు వీడఁ దలఁచి । తెల్లవాఱకముందు
కట్టుగుడ్డలతోను । గదలి తాను

నింట నుండెను ధన । మెంతయైనను గాని
గాసుకైనను దాను । నాసపడక
తూర్పుదిశకుఁ దాను । నేర్పుతోఁ బోవుచు
క్షుద్బాధచేతను । స్రుక్కుచుండెఁ
బయలను యాచింపఁ । బరువుగా దనియెంచి
యేడుదినములు తా । నిగురుచుండె
మంచినీటిని దప్ప । మఱియేమి దినకుండ
నడువ నోపిక లేక । పడియు లేచి
కలవచర్లదరిని । బొలముమీఁదుగఁ దాను
నడుచుచుండెను జిన్న । నడకతోడ
అచటఁ గూర్చున్నట్టి । యప్పకొం డతనిని
దరికి వచ్చువఱకుఁ । దాను జూచి
గీ. గుర్తుబట్టి యతనిఁ దన । కులజుఁ డనుచుఁ
జేతిసంజ్ఞచే వాతని । జేరఁబిలువ
వచ్చుచుండె వాచోటికిఁ । దెచ్చుచున్న
భోజనపుకావడి గనుచు । భువనయశుఁడు. 6
సీ. క్షుద్బాధచేతను । శుష్కించి యుండెను
సదువఁజాలక యుండె । బహుగునయ్యోఁ
గడుభాగ్యవంతుఁడై । కుడువఁ గూడును లేక
మలినవస్త్రముతోడ । నిలిచె నచట

అట్టివానిని గాంచి । యప్పుకొం డప్పుడు
కూర్చుండ నియమించి । కూర్మితోడ
భుజియించు మనిచెప్పి । భోజనమును గొంత
పాత్రతో నందీయ । భాగ్య మనుచు

గీ. సంముకొని యందలిపదార్థ । మంతగూడ
గంగినీఁడు భుజించియుఁ । గరవుదీర
హస్తములఁ గడుగుకొనియు । నతఁడు లేచి
ప్రక్క చెట్లనీడలను దాఁ । బాడుకొనియె. 7

వ. మఱియుఁ దనలోఁదా నిట్లనుకొనియె. 8

చ. ఘనతరసస్యసంపదలు । గల్గినయింటను బుట్టియుండియు
న్మనమునఁబూనిపట్టుదల । మానకయుండిన బంధుమిత్రులు
న్వినుమని యెంతచెప్పినను । వీనులకెక్కక వచ్చియుంటి న్
తనువును వెళ్ళఁబుచ్చఁగను । ధాత్రి దరిద్రజనంబురీతిగన్. 9

చం. ఘనజనుఁడీతఁ డెవ్వఁడగుఁ । గమ్మకులంబుగఁ దోచుచుండెనా
మనమునసున్నకోర్కె యిటు । మాన్యనకొట్టుల జ్ఞాతమయ్యెన్
కనుఁగొనినంత నేపిలిచి । గారవమొప్పఁగ నన్నపాత్రనున్
దినుమని నాకునిచ్చెనల । ధీరుఁడు సాహసవృత్తిచిత్తుఁడై.

చ. కులమునుగోత్రనామములఁ । గోరక దెల్పుమటంచు నన్ను
వెలగలయుత్తరీయమును । వేసియుఁ బ్రక్కఁ బఱుండఁ బెట్టి

న్బిలువను నిద్రపొమ్మనుచుఁ । బ్రేమను దెల్పుచువచ్చటుండకే
మెలగుచునుండె దూరమున । మేదినినీతఁడు దైవమేయగున్.

శా. శ్రీరామా రఘునందనాభువినినీ । శ్రేష్ఠత్వముంగాంచియే
నేరంబేమియుఁ జేయకుండి మదిలో । నీనామమే నెంచితిన్
భారంబే నెటులైతి నీకు నను గా । పాడంగలే వార ఆ
హా రామా యిలభక్తులంగనఁగనీ । కాయా సమా దెల్పుమా.

మ. రవివంశంబునఁబుట్టి దైత్యసుతులన్ । రక్తంబుగారించియు
న్భువినిన్యజ్ఞముగాచి కౌశికుని మె । ప్పుంబొందితర్వాతనా
శివచాపంబును విల్లువంచి సురల । చ్చెర్వొందఁగా భూసుతన్
అవనింగల్పియుఁ బెండ్లియాడితివిరా । మాభక్తచింతామణీ.

కవిరాజ విరాజితము.

మది సిల నెంచెద । మాకులదైవము
మారఘునాయక నీకథనున్
సదయుఁడ వీ వని । చాలగ నమ్మియు
చక్కనిభక్తిని నీపదముల్
వదలక నిత్యము । బాల్యమునుండియు
బాధలనోర్చియుఁ బాడితిఁగా
మది నిడి బ్రోవుము । మాంపగిపాలక
మంగళదాయక సన్నుపుతున్. 14

మత్తకోకిల.

దేవదేవ దయాకరా యిట । దీనుఁడన్నను గావుమా
త్రోవయందున భుక్తిలేకయె । తూలుచుం బడి లేచుచున్

జావకుండఁగ వచ్చి యిచ్చట । సంతసించి భుజించితిన్
గావుమా యని వేఁడుచుంటిని । గానలోఁనుండ శ్రీహరీ! 13

ఆ. వె. అనుచు గంగిసీఁడు । మనమునఁ దలపోసి
దైవమునకు మ్రొక్కి । తాను బిదపఁ
దల్లిదండ్రు లనుచు । ధరణిపైఁ బండియు
నిశ్చలతను బొంది । నిద్రఁ జెందె. 14

కం. హెచ్చగు కలహం బేలను
వచ్చెనొ? జనతండ్రితోడ । వైరం బేలో?
ఎచ్చటి కరుగఁ దలంచెను?
ఇచ్చటికి న్నిపుడు చేర । నవ్వాఁ డెఱుంగున్. 15

ఆ. వె. కలవచర్లవాసి । ఘనుఁడు వాకలపూడి
అప్పకొండనార్యుఁ । డమలయశుఁడు
అతనికీర్తి నుడువ । నాదిశేషునకైన
నలవి గాదు పొగడఁ । గలనె నేను. 16

కం. అతని చరిత్రము నుడువఁగ
వ్రిత మేదియు లేదు మాదు । వంశపుపురుషుం
డతనికిఁ జేరువబాధుం
డితనికృతంబున నతనిని । నెత్తితి నిందుఁ. 17

వ. పిమ్మటఁ గొంతవడికి మేల్కాంచి కన్నులనలుపుకొనుచు లేచి నిలువఁ బడియున్న గంగిసీఁ డను పురుషశ్రేష్ఠుని న్నప్పకొం డార్యుండు గని చెంతకు వచ్చి యాతని దనతోఁగూడ గృ

హంబునకుం దోడ్కొనిపోయి, యతని వృత్తాంతమంతయు నడిగి తెలిసికొని యాతఁడు సర్వజ్ఞుఁ డని యెఱింగి, తనయింటనుండు మని బ్రతిమాలి, యొప్పించి, కొంతకాలము గడచినపిమ్మట తన ద్వితీయపుత్రిక నతని కిచ్చి వివాహము చేయ నుద్దేశించి యాతని తల్లిదండ్రులకు వర్తమాన మంపి వారిని రప్పించి యొక మంచిముహూర్తంబున. 18

సీ. అప్పకొండతనయ । నచ్చమ్మ నొసఁగియు
గంగిసీఁ డనుమహా । ఘనున కపుడు
పరిణయం బొనరించెఁ । బంతంబుతోడుతఁ
దనపత్ని వలదన్నఁ । దాను వినక
కనకంపువస్త్రపు । ల్ఘనతమీఱఁగ నిచ్చి
చదివించెఁ గట్నంబు । చాలధనము
మిద్దెలు మేడలు । పెద్దకొండ్రను గూడ
వాహనంబులతోడ । వారి కొసఁగి

ఆ. వె. సంతసమున బాంధు । జనుల కెల్లరకును
బహుమతుల నొసంగి । పంపివేసి
అల్లుని దనయింట । నాఁపుకొందు ననుచుఁ
దాను బట్టె నతని । తండ్రితోడ. 19

కం. విని గంగిసీని జనకుఁడు
తనమనమునఁ గోపమూని । తా నిట్లనియెఁ

విను మిటు బావా! మనవిని
చనువని యిటుపలుకఁ దగునె । జగతిం గలదే. 20

కం. తప్పక నాయింట నితని
నెప్పుడు నావంగ నెంచి । యిచ్చితి సుతనున్
తప్పని యెంచినఁ గానీ
యొప్పిన మీ రొప్పకున్న । నొప్పను నేనున్. 21

చం. అని యెడు నప్పకొండఁ గని । యప్పనికూడను మాదు సంగతి
న్ననుగొని చూడుమా పురిని । గాదని యన్నను బుత్రినిచ్చుట
న్గనికరమింత లేక యల । కన్నకుమారుఁడు తానె వత్తునం
చనినను వీడియుంచియిట । నాగక పోదును రావిపాడుకున్.

వ. అనెడి వియ్యంకుని పలుకులకు నప్పకొం డిట్లనియె. 23

గీ. ఇచ్చుట విడువఁ దనయున । కేమికొదువ
యుండవచ్చును మీచెంత । నుండునటుల
తప్పని పదుగురు నుడువ । నొప్పుకొనను
నేది యెటులున్న గంగిసీ । నీయలేను. 24

వ. అనెడు వాక్యంబులకు గంగిసీని జనకుం డలుకఁ జెంది. 25

ఉ. ఎవ్వఁడవీవు నాతనయు । నిచ్చుట నాఁపియుఁ బంపుమన్న నే
నివ్వను బొమ్మనీ వనఁగ । నివ్విధి నెక్కడ నేర్చికొంటివో
అవ్వను బెట్టినన్విడిచి । రానిక నంచును నెంచవద్దు నే
నెవ్విధినైన నాసుతుని । నిచ్చుట వీడ నిజంబు నమ్ముమా

పరిణయముకుఁ బూర్వ మిటులఁ । బల్కనేని
ఒప్పుకొందుమే కొమరుని । నుంచ నిచట
అనుచుఁ బెద్ద కేకలు వేసి । యతఁడు తేచి
పెద్దపిన్నలఁ గొందఱఁ । బిలిచి చెప్పె. 27

పెద్దలుపిన్నలు న్గలిసి । పిల్వఁగ లేకయె యప్పకొండనిన్
దద్దయు భక్తితోడుతను । దా మట కేగియు వాని చెంతను
న్నద్దడిచేయ వింటె మిట । సార మెఱుంగని వాని రీతి నీ
పద్ధతిఁ జేయుచూయనుచుఁ । బల్కఁగఁ జాలము నీదు సన్నిధిన్

వ. అనవిని యప్పకొండపుడు । హా యిది యేమని చింతనొందుచు
న్వనివడి పంపె వీరలను । పాపపుదైవ మిఁ కేమిచేయుదు
న్మనమున నెంచిచూచితను । మాన్యుని వీడఁగ నొప్పకుండ నే
వినయముతోడఁ జెప్పినను । వీడఁడు పుత్రుని నేమిసేయుదున్.

అల్లుని జేరఁబిల్చి యపు । డాతనితోఁ దనయుల్లమంతయు
న్వెల్లడిచేసి చీకుచును । వీలగుచో నిట నుండుమయ్య! నీ
తల్లియుఁ దండ్రియున్మిగులఁ । దామసమందుచు నాదు కోర్కె
నుర్
ఒల్లక నిన్నుఁ దీసికొని । యొప్పుగఁ బోనుడ రావిపాడుకున్.

సీ. అనుచు నుడివియు వియ్యంకు । నపుడు పిలిచి
తామసంబును బొందక । తాళుఁ డయ్య
తరలిపోవచ్చు సుతునితోఁ । దప్పకుండఁ
బయనమును జేసి యిప్పుడు । పంపు మంటి. 31

క. అయ్యా వామనవిని విను
మయ్యా మెఱిఁగింతు నల్ల । మంతయు నీకున్
కయ్యం బేలా యిందుకు
వియ్యంకుఁడ నీకు నేను । విశదము సేతున్. 32

క. సుతలిద్దఱు నా కుండిరి
సుతుఁ డొక్కఁడె యుండెఁగాని । శోభత గాంచన్
సుత నొసఁగితి నీతనయుఁడు
చతురుం డగు గంగిసీఁడు । సర్వజ్ఞనకున్. 33

ఆ. వె. జ్యేష్ఠసుత నొసఁగితిఁ । జెల్లెలిసుతునకు
భాగినేయుఁ డతఁడు । బండ యయ్యొ
నుడువఁ జేతఁ గాదు । నో రెత్తియఱచును
లేదు విద్యఁ జూడ । లేశమైన. 34

ఆ. వె సుతుఁడుగూడ నంత । చతురుండు గాఁ డని
గంగిసీఁడె యుండ । ఘనతఁ దెచ్చు
ననుచుఁ దలఁచి నేను । ఆఁపఁ జూచితిఁ గాని
వేఱు కాదు నాకు । వెఱ్ఱి లేదు. 35

క. అని నుడువఁగ విని యాతఁడు
మనమున ఖేదంబుఁ జెంది । మానముతోడన్
దనమనమునఁ దా నిట్లనె
నిను విడచియు నుండఁగలమె । నిజముగఁ బుత్రా. 36

వ. అని కొంతవఱకుఁ జాతించి, యప్పకొండనికిఁ బ్రత్యుత్తరం బీయ లేక, తనయునిబిలిచి, "పుత్రా నీవుమాకడకు, మేము బ్రతికియున్నంతవఱకు, వచ్చుచుం బోవుచుండు"మని చెప్పి నిజభార్యాసహితుండై నిజగృహంబున కేగె నంత గంగిసీఁడు నత్తవారింట నుండి, యప్పకొండ యిల్లు కదలనవసరము లేకుండ నన్నికార్యములయందును దా నుండి, వానినన్నింటిని నెఱవేర్చుచు మెప్పులను బడయుచుండె. నవయౌవన పూరితయగు తనసతీతిలకముయొక్క క్రీగంటిచూపు మొనల కంది మరునివాడిమొనలకు దూరమై నిత్యనిరతిశయ వైభవంబు లనుభవించుచు సుఖంబుగా నుండె నంతఁ గొంతకాలమున కొకశుభదినంబున శుభలక్షణయుతుండగు నొక్కసుతుఁ డుద్భవింప, నతనికి నారసింహుం డని నామం బిడి ముద్దుగాఁ బెంచుకొనుచుండిరి. గంగిసీఁడు 1640 వ సంవత్సరమున అప్పకొండార్యునియింటఁ బ్రవేశించినటులు కొన్నికొన్ని వ్రాతమూలములవల్ల స్పష్టమగుచున్నది. తర్వాత కథాక్రమం బెట్టులనిన, 37

క. దారాసుతులను గూడియు
ధీరుం డగుగంగిసీఁడు । తీరుగ నుండెన్
భారం బేమియు లేక యె
యారామునికృపను జెంది । హాయిగ నుండెన్. 38

క. పిమ్మట మఱి కొన్నాళ్ళకు
సమ్మాన్యున కుద్భవించె । నప్పయ్య తగన్
ఇమ్మహి నిద్దఱసుతులను
నిమ్మగఁ బోషించుకొనుచు । నిల నతఁ డుండెన్. 39

క. ఈరీతిగఁ బోషింపుచు
గారాబముఁ జూపుచుండఁ । గ్రమముగ సుతుఁడున్
శరీరంబును బెంచుచు
ధీరుండై నారసింహా । ధీరుం డుండెన్. 40

సీ. నారసింహుఁ డతఁడు । నరసింహుఁడే యగు
గంగినీనిని మించు । ఘనజనుండు
నీతిశాస్త్రంబుల । నేర్పుతోఁ జదివియు
శాస్త్రసమ్మతిగాను । సంచరించు
న్యాయమే యనినచో । గాయమైనను గోసి
ధారపోయఁగద యు । దారయశుఁడు
పండితులను జూచి । బహుసంతసముఁ జెంది
యాదరించును వారి । సాధుజనుఁడు
గీ. బీదసాదల నరసియుఁ । బ్రేమతోడ
దానధర్మంబుల నొసఁగు । ధర్మగుణుఁడు
ఎనగ నితఁ డప్పకొండ దా । హితుఁడనఁగ
ఇట్టిగుణరాశి మాలోన । నెవరు గలరు. 41

వ. అక్కాలంబునఁ గలవచర్ల శనివారపుపేట సంస్థానాధిపతులదై యుండెను. ఏకారణంబుననో, అప్పకొండార్యునకు వారితోఁ గలహము తటస్థింప, గృహంబున కేగి, స్వజనంబును జూచి "మన మిఁక నీసంస్థానములో నుండిన మర్యాదలు జరుగు టబద్ధ" మని నుడువ నందులకు భార్యాపుత్రాదులు బదులుచెప్పకుండుటఁ గని, గంగినీఁ డాతక్షణంబె బయలుదేరి వెళ్లి పెద్దాపుర సంస్థానాధిపతిని దర్శించి, తమకష్టనష్టములను జెప్పుకొన, నంత నామహారాజాతనికిఁ గావలసినంత ప్రదేశమును, గోదావరిమధ్యఖండంబున నొసఁగె, నీతఁడును నానందంబున వారియొద్ద సెలవుఁగొని కలవచర్ల వచ్చి యప్పకొండనికి సర్వంబును దెలుపనతఁడు తత్క్షణంబే;

ఆ. వె. పాఁడి పసువుతోడ । బహుకుటుంబముతోడఁ
గాడి మేడి దుక్కి । దూడతోడఁ
గదలి యప్పకొండ । కలవచర్ల విడిచి
గౌతమిదరిలంక । గనియు నచట. 43

గీ. వద్దిపట్టును నిర్మింప । వలె నటంచు
అప్పకొం డూహఁ జేసియు । నట్లుచేయ
గంగినీఁడు రాజారముఁ । గట్టుకొనియు
వెళ్ళి కాఁపుర ముండెను । జల్లగాను. 44

ఆ. వె. పేరవరముఁ గట్టి । పెద్దల్లు నచ్చటఁ
గాఁపురంబు బెట్టె । నేపుగాను

మూఁడుగ్రామములను । ముఖ్యంబుగాఁ గట్టి
వాసయోగ్యము లని । వారు దలఁచి. 45

కం. నేలం దున్నుచు వారలు
కాలంబును బుచ్చుచుండఁ । గడు వేడుకతోఁ
మూలం బేమియుఁ దెలియదు
వీలుండదు కలిహామునకు । వేఱు దలంగన్. 46

ఉ. అప్పటికాలమందుగల । యార్వెలు కాపులు రెడ్లు లంచఱు
న్దప్పకకట్టువేసి యల । ధన్యుఁడు సాహసుఁ డప్పకొండనిన్
ఒప్పుగ బట్టిచంపఁగను । నూరును మట్టడి వేసియుంచఁగా
నప్పుడు నారసింహుఁ డల । యార్యులఁ జెందుచుఁ గాచు
చుండెఁగాన్. 47

వ. ఈసమాచారము పెద్దాపురసంస్థానాధిపతికిఁ దెలిసి యప్ప
కొండనికి సహాయముఁ జేయ, 48

సీ. పెద్దాపురాధీశుఁ । డొద్దనుండిన యట్టి
గుఱ్ఱపుదళమందుఁ । గొంత పంపె
అది చూచి మావాడు । నదరిపడుచు వచ్చి
తాంబూల మొసఁగియుఁ । దరలిపోయె
మానాటివీడెంబు । మహిలోన నందియు
నారసింహుని మెచ్చె । ధీరుఁ డనుచుఁ
దండ్రికిఁ దగినట్టి । తనయుఁడ వీవని
గంగిసీనిని మించు । ఘనుఁడ వౌర

గీ. అనుచు దౌహిత్రుఁ బొగడియు । నప్పకొండ
గంగిసీనినిఁ గాంచి తాఁ । గౌఁగిలించుచు
నారసింహుఁడు సామాన్య । నరుఁడు గాఁడు
అతనిజూచిన రణమందు । నదురుపుట్టు. 49

తే. అనియు నప్పకొండ । యల్లునితోఁ జెప్పి
విఱ్ఱవీగెఁ దాను । వేడ్కతోడ
సైనికులకు మంచి । సహపాయముజేసి
బహుమతుల నొసంగి । పంపివేసె 50

గీ. పదియునాఱువందలయేను । బదనవత్స
రమునఁ గలవచర్ల నెడి పు । రమునఁ బుట్టి
తనయపంచకంబుఁ బడసి । ఘనతగల్గి
వృద్ధిబొందుచు నుండెను । బృథ్విలోన
ధరను నారసింహుండను । ధైర్యఘనుఁడు. 51

గీ. రామచంద్రుఁడు జగ్గప్ప । నామధరులు
మఱియు వెంగన్న సీతన్న । పెరుమాళ్ళు
అనెడి నామములను జెంది । రవనియందు
నారసింహుని తనయులు । దారమతులు. 52

కం. ధరను పదునేనువందలు
మఱియుఁ బదియవశకమందు । మావంశజుఁడున్
నరసుఁడు వెంగన్నసుగుణ
ధరుఁడై రాజారమందుఁ । దాఁ జన్మించెన్. 53

వ. తరువాతి కథాక్రమం బెట్టిదనిన. 5

సీ. ధరను జన్మించెను । దంగేరుపురమున
వోబిళిసి నన్వాయ । ప్రభు వనంగ
ధనధాన్యసంపద । ల్తాఁగ్గి యుండియు
న్యాయంబుగను బోవు । ధీయుతుండు
రామశంభుండను । నామకుం డితఁడు
సదమలచరితుండు । నరసుఁ డిలను
ఇతనికి మువ్వురు । సుత లుండి రింకను
సుతులు నార్వురు । గల్గి సుఖముగాను

గీ. బ్రతుకుచుండిన తనదుజ్యేష్ఠ । సుతను నపుడు
నారసింహునిసుతుఁడు రా । జారపురి ని
వాసి వెంగన్న కొసఁగియుఁ । బరిణయంబుఁ
జేసి వారితోడను బంపి । వేసి సుతను. 5

కం. తక్కినసుత లిద్దఱికిఁ
నొక్కఁడె సుతుఁ డుండె వాని । నొప్పగురీతిఁ
దక్కుచుఁ బెంచుచు నుండిరి
యిక్కంభిని కొద్దికాల । మిట్లుంచుతఱిన్. 5

కం. ఇద్దఱు పితంతు లీమెడ
సిద్ధంబై యాత్రఁ జేయఁ । జిన్నికుమారుఁ
బెద్దగు నానందంబున
దిద్దియుఁ గురు లందముగను । దీసుకచని రా! 5

వ. తరువాత. 58

సీ. వెంగన్నతనయులు । వెంకటనరసన్న
నరసన్న గుర్వప్ప । మఱియు భువిని
భూపతి యప్పయ్య । పూజ్యుండు శంభుండు
ననెడిపేర్లను గల్గి । యార్వు రుండె
వెంకటనరసన్న । విమలసంతతి యుప్డు
కట్టంగపురిలోన । మట్టుపడియె
బుచ్చిరాయఁ డనెడు । పురుషసంతతి గల్గి
సుఖముగా వర్ధిల్లు । చుండి రచట

గీ. తక్కినసుతులలో శంభుఁ । డొక్కఁడు మఱి
యీ నలయప్పయ్యయును దక్క । నుర్వియందు
మిగతవారు రాజారము । నఁ గుదిరిరటు
వారి సంతతితోడను । వార లచట. 59

వ. యాత్రకు వెడలిన పితంతులు. 60

చ. తిరుపతియాత్రకుం జనియు । దేవునిసన్నిధిఁ జేరకుండ నీ
మురిపెపుబిడ్డకుం దెవులు । మూగియుఁ బ్రాణముఁ బాయ
నచ్చటన్
హరహర యేమిచెప్పనగు । హా విధి దాఁటవశంబె యేరికిన్
ఉరములు మోదుకొంచు నిల । నోరున నేడ్చె పితంతులిద్దఱున్.

వ. రాజారముననున్న వెంగన్న కీవృత్తాంతంబు దెలిసి తన సు
తులలో నిద్దఱిని, వారిని దమగృహంబునకుఁ దోడ్తెండని

పంప, వారు రామనినందునఁ దాను స్వయముగాఁ బోయి, వారి నోదార్చి తన గృహంబునకుఁ దోడ్తెచ్చి, తన సుతులలో శంభయ్య, అప్పయ్య యను వారిద్దఱిని, వితంతులిద్దఱికిని చెరియొకరి నిచ్చి, యీబిడ్డలను బోషించుకొనుచు బ్రతుకుఁడని, దంగేరుగ్రామంబునకుఁ బంపివేసె. 1750 వ క్రీస్తు శకాబ్దములో శంభుండు దంగేరుగ్రామమునఁ బ్రవేశించినాఁడు. 62

ఉ. అంతట రామశంభుఁడది । యంతయుఁ గాంచుచు సంతసించుచుం
జింతిలవద్దు మీర లికఁ । జేసెద నాదగు నాస్తినంతయు
స్వంతము తోడ రెండు సమ । భాగములన్నొనరించి యందునన్
ఎంతటిదైనఁ గాని యొక । యింపగు భాగము మీకునిచ్చెదన్.

క. అని చెప్పియు నటుచేసెను
వినువారల కెల్ల నిదియు । వింతఁగఁ దోఁపన్
దనయుల వార్వురఁ గల్గియుఁ
దనయాస్తిని సగ మొసంగె । దాహిత్రులకున్. 64

చ. నిరుపమశాంత తేజుఁడును । నిర్మలచిత్తుఁడు దానకర్ణుఁడు
న్సరసగుణుండు మేటిదొర । సజ్జనమిత్రుఁడు దుష్టశత్రుఁడు
న్సరికిని బ్రాణతుల్యుఁడును । బూర్వులు పెద్దలు బుద్ధిమంతులా
పురుషులలోన శ్రేష్ఠుఁడును । బూజ్యుఁడు గణ్యుఁడు రామ
శంభుఁడే 65

ఉ. పుత్రులఁ బెంచుచుండి మును । బుత్త్రుఁడు గిట్టుట జ్ఞప్తి యుం
డియున్
శత్రుఁడు వాఁడటంచుఁ దమ । జన్మ తరింపఁగఁ జేయునట్టి యీ
పుత్రులు భృత్యులై రిలను । బుణ్యులు గానరు తమ్ము మించెడుం
జిత్ర మొసంగె మా సుతుల । జేకొని తాతయు నర్ధభాగమున్.

క. అని మురియుచును వితంతులు
మనమున సంతోష మంది । మసలుచు నుండన్
దనయులును బెద్దలౌచున్
ఘనులన నొనరించి రప్డు । ఘనకార్యములన్. 67

సీ. పెంగన్న నరసయ్య । వెంకటరామన్న
సుబ్బరాయుండను । సుతులఁ బడసి
ధార్మికుం డను పేరు । ధరలోనఁ గలిగియు
శంభుండు కీర్తివి । శారదుండు
పాఁడిపంటలు గల్గి । బహుభాగ్యములఁ జెంది
బహుకుటుంబముతోడ । బాగుగాను
దంగేరుపురిలోనఁ । దమ్ముఁడు తానును
గాఁపుర ముండియు । ఘనతఁ జెంది

గీ. ధర్మమనినచో నెంతైన । ధన మొసంగి
బీదజనుల కన్న మిడుచుఁ । బ్రియముతోడ
వస్త్రదానంబు చేయుచు । వసుధలోన
రావిపాటిశంభుండుండె । రమ్యముగను. 68

వ. సుబ్బారాయఁడు, వెంకటరామన్న, నరసయ్య, వెంగన్న యీనల్వురును శంభునిసుతులుగాన వీరిలో నొక్కొక్కరినిగుఱించియు, వారివారి సంతతినిగుఱించియు నీదిగువ వివరముగాఁ దెల్పుచుంటి. 69

సుబ్బారాయనిసంతతి.

వ. ఇతఁడు 1790 వ క్రీస్తుశకాబ్దమున దంగేరుగ్రామమున జన్మించియుండెను. 70

సీ. వినుఁడి సుబ్రాయని । విమలసంతతినెల్లఁ
దెలుపుచుంటి నిచటఁ । దేటగాను
నరసయ్య, శంభయ్య । నాణెమా వెంకట
సుబ్బరాయఁ డనెడి । సుతులఁ బడసె
వీరిలో నరసయ్య । పేరుగల్గినఘన
జనుఁడుండెఁ బుడమి ని । స్సంతుగాను
ధరను శంభయ్యకుఁ । దనయుఁ డొక్కఁడుగల్గి
బలరాముఁ డనుపేరఁ । బరగుచుండె

గీ. శాంతమూర్తి యాతఁడు కడు । సజ్జనుండు
నుడువనొల్లఁడు పరుషము । ల్బడమిజనుల
యోగ్యతను వీడఁ డిలమహా । భాగ్యుఁ డయ్యె
భువిని బలరామునకు సాటి । యెవరుగలరు. 71

వ. ఇతనికి వెంకటరత్నము, సుబ్బారావు, నరసింహము, శంభయ్య, వీరన్న, విశ్వనాథము ననునార్వురుసుతులు గలరు.

క. వెంకటసుబ్బారాయని
బింకపుశుభచరిత మిచటఁ । బ్రేమగఁ దెలుపన్
బొంకేమి లేద యిందున
నింకెవ్వరు గలరు మాకు । నింతటిఘనులున్. 73

సీ. సంస్కృతభాషలోఁ । జాలఁబ్రజ్ఞను గల్గి
విద్వాంసుఁ డనఁగను । వెలయుచుండె
నే వేళఁజూచిన । నితఁడుండు తావు సత్
పండితవరులతోఁ । నిండియుండు
భూసురులనుగూడి । పొందుగా నడిచియుఁ
గొబ్బరితోఁటలోఁ । గొలువుదీర్చి
ధర్మశాస్త్రంబులో । మర్మంబు లన్నియుఁ
జెప్పించు వారితోఁ । జక్కఁగాను
ఇల్లు విడచి యాతఁ । డెందుఁబోయినఁగాని
విప్రవరు లితని । విడువకుండ్రి
గ్రామాధికారంబు । గల్గియుండియుఁ దాను
అధికారి వచ్చిన । నరుగు దిగఁడు
లకల నర్జించి । లక్ష్యంబు లేకనె
కల్టరువిచ్చెయుఁ । గదలఁ డిల్లు

ధనవంతు ననుచును । ధర్మంబు తప్పక
ప్రజలను గాపాడు । ప్రభు వితండు

గీ. ఇట్టియతఁడు మాకులమునఁ । బుట్టియుండె
భోజరాజును మించిన । పూజ్యుఁ డితఁడు
పుణ్యకార్యము లొనర్చిన । పురుషవరుఁడు
ఇట్టిఘనజనుఁ డేకముందుఁ । బుట్టఁబోఁడు. 74

ఉ. జంకును లేక వచ్చియిట । జక్కఁగఁ బల్కఁగ నేర్చు పండితుల్
గొంకక వేఁడుకట్నముల । గొబ్బున నిచ్చియు వారితోఁడుతర్క
శంకలఁ గూర్చి వాదములఁ । జల్పు చునుండును సంస్కృతంబున
న్వేంకటసుబ్బరాయఁడన । ధీతిలుఁ బండితబృందమెంతయున్.

వ. ఈమహాపురుషుఁడు 1840 వ క్రీస్తుశకాబ్దమున జన్మించి, తోటల, కూపము, నిర్మాణంబుఁ గావించి, దేవాలయంబును గట్టించి, భూసురులకు భూదాన, గోదాన, కన్యాదానం బుల నొసంగి, ఇహపరములకుఁ జాలినంత కీర్తిఫలంబులఁ బడసి, వెంకటనరసయ్య, సుబ్బారాయఁడు, రామారాయఁడు, బుల్లి వెంకన్న యను తనయచతుష్టయంబుఁ గల్గి ధరను వర్ధిల్లుచుండెను ఈతని సుతులలో, 76

క. ధరణిని సుబ్బారాయఁడు
పరిపూర్ణుఁ డితఁ డెల్ల । పద్ధతులందున్
హరికరుణ గలిగియుండియు
నిరుపమసౌఖ్యములఁ బొంది । నెగడుచు నుండెన్. 77

వ. ఇతనికి సూర్యారావు, సుబ్బారావు ననుపేర్ల నొప్పుసుతు లిద్దఱు గలరు. 78

క. రామారాయం డనినను
సామాన్యుఁడు గాఁడు ధరను । సరసుండు తగన్
సామంతుఁడు గాన నితని
నేమో యిటు దెల్పితంచు । నెంచకుఁడి జనుల్. 79

వ. శ్రీనివాసరావు, వెంకటసుబ్బారావు ననెడి తనయులిద్దఱితనికిఁ గలరు. 80

క. వేంకటనరసయసుతుఁడున్
వేంకటసుబ్రాయఁ డనుచు । వెలయుచునుండెన్
బింకము గలిగినమనుజుఁడు
అంకెలశాస్త్రంబున నితఁ । డతిప్రజ్ఞుఁ డిలన్. 81

వ. ఈతఁ డల్పాయుష్కుఁడగుటచే, నీతనిధైర్యసాహసాది సద్గుణంబు లేమియును వెల్లడి కాలేదు. బుద్ధిబలంబున నీతనిఁ జెప్పియే తదితరులను జెప్పవలెను. సుబ్బారాయఁడు, వెంకటారావు, నరసింహము అనెడు ముగ్వురు సోదరులుగూడ నితనికిఁ గలరు. 82

నరసయ్య సంతతి.

వ. నరసయ్య 1775 వ క్రీస్తుశకాబ్దమున జన్మించి, యీపురమున నున్న విష్ణ్వాలయంబును గట్టించి సుప్రసిద్ధిగాంచి యుండెను. ఈతనికి భూపతిరాయుండను పుత్రుఁ డొక్కఁ డుండెను. అతఁడు నిస్సంతుం డయ్యెను. 83

వెంకటరామన్న సంతతి.

వ. వెంకటరామన్న 1783 వ క్రీస్తుశకాబ్దమున జన్మించెను. 84

గీ. బాపినీఁ డుత్తముఁడు చిన । బాపినీఁడు
మఱియు వెంకటసుబ్రాయ । మాన్యవరుఁడు
బుల్లిరామయ్య యను నట్టి । పుత్రులుండ్రి
పుడమి వెంకటరామన్న । పుణ్యునకును. 85

సీ. వెంకటరామాఖ్య । వీరాఖ్య తనయులన్
బడసియుండెను చిన । బాపినీఁడు
బుల్లిరామయ్యకు । బురుషసంతతి గల్గి
కడతేర దైవంబు । కరుణలేక
ఇతని తనయునకు । నిలసుతుఁ డుదయించి
కరవయ్యె నతఁడును । గాలమహిమ

మానకుండ నితఁడు । మరలఁ బెండ్లి యాడఁ
దనయుఁడు గల్గుచు । దప్పకుండఁ

గీ. గాని పరిణయయత్నంబు । మానుకొనియె
సంతతి యనిన నితనికి । చింతవచ్చెఁ
గష్టముల నెన్నియైనను । గడపియుండె
సుతుల మరణము దలఁచిన । బ్రతుకఁ దరమె. 86

వ. ఈతఁ డీపురముననున్న సత్యదేవుని యాలయమును గట్టించి, యందులకుఁ దగిన భూవసతుల నర్పించి, సప్తసంతానములలో నొక్కదానిని సంగ్రహించియుండెఁ గాన, నీతని సంతానవిహీనుఁ డనుటకు వీలు లేదు. తటాకము, ధననిక్షేపము, అగ్రహారము, దేవాలయము, ఆరామము, కృతి, పుత్రుఁడు అనునవి సప్తసంతానము లనఁబడును. వీనిలో కృతి యెన్నటికిని ఖిలముగాకుండును. తరువాతి కథాక్రమం బెట్లనన. వీరిలోఁ జినబాపినీని సుతుఁడు వీరన్నకు మాత్రము వెంకటాద్రియుఁడు, సత్యనారాయణ యను నిర్వురు పుత్రులు గలరు. 87

వెంగన్న సంతతి.

వ. ఇతఁడు 1780 వ క్రీస్తుశకాబ్దమున జన్మించెను. శంభయ్య, రామారాయుఁడు, సుబ్బారాయుఁడు నను మువ్వురు పుత్రులఁ బడసియుండెను. 88

ఉ. బెబ్బులి రామరాయఁ డిలఁ । బెద్దగు శంభయ శాంతమూర్తియు
న్నిబ్బరగండఁ డంచు ధర । నిం దలయెత్తిన సుబ్బరాయని
న్నబ్బగు వెంగనార్యుఁ గని । నబ్బురమందుచు నుల్లమందుఁ దా
నుబ్బుచునుండి నందనుల । నొప్పగురీతిని గారవించెనున్. 89

వ. వీరిలో శంభయ్య 1810 సంవత్సరమున జన్మించి, బహు విధములగు పుణ్యకార్యములను జేసి, ప్రజల సౌఖ్యము కొఱకుఁ గూపములఁ ద్రవ్వించి, దేవాలయంబున ధ్వజస్తంభ ప్రతిష్ఠ మొదలగు ఘనకార్యములఁ జేసియుండె మఱియు,

సీ. ధనవంతు ననుచును । మనమున నెంచక
బీదజనులఁ జూచుఁ । బ్రేమతోడ
ధర్మమే జయమని । ధనము వ్యయముఁ జేసి
యౌషధములఁ జేయు । నవని నితఁడు
ఏవేళఁ జూచిన । నితని చెంతనె యుండు
జాడ్యము ల్గలిగిన । జనములెల్ల
పొరుగూరికైనను । బోయి రోగులఁ జూచి
మందుల నిచ్చియు । మాన్పుఁ దెవులు

గీ. అఱుగుపడకున్న సవ్వారి । నతఁడు నెక్కి
భోజనమునైన వారింటఁ । బుచ్చుకొనక
ధర్మమునకై యితఁడు తన । ధనము ఖర్చు
పఱచిపోవును రుగ్మత । ల్బాగుచేయ. 91

సీ. వీఁడు వాఁ డనుచును । వేఱుపర్చుట లేద
దెవ్వరడిగినను । నిడును మందు
రోగిచెంతకు వెళ్ళి । రోగము గనిపెట్టి
యౌషధంబుల నిచ్చు । నతఁడు వేగ
అనుపానవస్తువు । ల్గొని తెచ్చి యిచ్చును
ధరను శంభయ్యయే । ధర్మగుణుఁడు
కొఱ్ఱులు మొదలగు । కొన్ని ధాన్యంబులఁ
బంపించు రోగికిఁ । బథ్య మిడఁగ

గీ. మాలమాదిగలకునైన । మందు లిచ్చి
రోగులను జూడఁబోవును । రూఢిగాను
అమృతమున్నది యీతని । హస్తములను
మందు లిచ్చినఁ దప్పక । మానుఁ దెవులు. 92

ఉ. వైద్యమునందు నితఁ డిలఁ । బ్రజ్ఞను గాంచియు జాగరూకుఁడై
సాధ్యము కానిరోగముల । సాధనఁ జేసియు మాన్పుచుండి తాఁ
వైద్యుఁడు వచ్చి చేయనను । వాతముగ్రమ్మినరోగికైన నీ
బాధ్యత నాదిచూడుమని । పథ్యము చెప్పక మందునిచ్చెడున్.

చ. కొనియును మూటగట్టుఁగద । కొఱ్ఱులనుం దనయుత్తరీయపుం
గొనయగు చెంగునందు, మఱి । క్రొత్తవియౌ యనుపానవస్తువు
ల్పనివడి తెచ్చి వానినిల । భద్రముగాఁ దనతోడఁ గూడఁ గై
కొని చనురోగులం గనఁగ । గొబ్బున నివ్వ నగత్యమైనచోన్.

గీ. పుడమి నిటువంటితనయుని । బడసియుండె
గలిమి గలదని లేశంబు । గర్వపడఁడు
ధరను శంభయ్యసముఁ డొకఁ । డరయ లేడు
గాన భూతదయుం డని । గణ్యఁ జేసె. 95

సీ. వెంకటరాయఁడు । విమలుఁడు నరసయ్య
వెంగన్న శంభయ్య । వెంకటాద్రి
గోవిందరావు బా । గొప్ప వెంకటాద్రియుఁ
డనెడు నేడ్వురు పుత్రు । ల నవనిఁ దగ
రామరాయఁడు గాంచి । రంజిల్లుచుండెను
దంగేరుపురమున । ధరణియందు
సుబ్బరాయఁ డిలను । సుతులఁబడయలేదు
శంభయ్య కుండెను । సత్సుతుండు

గీ. విపులగుణుఁడు ధనికుఁడు నీ । విశ్వమందు
పురుషశ్రేష్ఠుఁడు పుణ్యుఁడు । భూషితుండు
సరసగుణాజనుండు విమల । చరితుఁ డితఁడు
మహిని వెంకటరాయ స । మాహ్వయుండు. 96

వ. ఇతఁడు రామరాయని తృతీయసుతుండు. శంభయ్య నిస్సంతుఁడగుటచే నితనిని దత్తము చేసికొనియె. ఇతనికి సత్యనారాయణ, చినసత్యనారాయణ, రామమూర్తి, శంభయ్య, వెంకటగిరి యను నేవురుసుతులు గలరు. 97

గీ. సుతుల నేవురిలో నగ్ర । జుండు నగును
సత్యనారాయణుం డను । సజ్జనుండు
పుడమి మావంశమం దిట్టి । పురుషుఁ డుండ
మా కిలఁ గొదవేమిగలుగు । మాన్యులార. 98

క. ఈతనిగుణముల నెన్నఁగ
భూతలమున నుండునట్టి । పురుషుల వశమే
యేతన్వి గనెను యీతని
నాతన్వియె నుడువవలెను । నాతనిబుద్ధుల్. 99

క. ఏతండ్రిసుగుణసంతతి
భూతలమున నెల్లయెడలఁ । బూజ్యతఁ బొందున్
ఆతండ్రివె యిహపరములు
నాతండే సుతులఁ గనియె । ననఁదగు జగతిన్. 100

వ. పరోపకారార్థమిదంశరీర మనునార్యోక్తి మదినునిచి, ప్రజ లెల్లర నొక్కటిగా భావించి, భరతమాతకు సేవకుఁడై, దొరతనమువారికిఁ బ్రతికూలముగ నుండు సహాయనిరాకరణోద్యమంబునం బ్రవేశించి, ఖద్దరును ధరించి, ప్రభుత్వ చట్టమును మీరునంతవంకముతో దేశసేవ నెఱప, రాజ శాసనమును మీఱితి వని చెప్పి ప్రభుత్వాధికారులు సత్య నారాయణుని శిక్షింప, 101

సీ. బంధుమిత్రుల వీడి । భయ మింతయును లేక
దారసుతాదులఁ । దలఁపకుండఁ

గడలూరుజయులులోఁ । బనుచుండి కష్టముల్
  గడపియు నొక యేను । గసువు దీర
నిజపురి కేగియు । నిజముగా నతఁ డుండెఁ
  దొల్లియుద్యమమునఁ । దొలఁగకుండ
గాంధిమహాత్ముని । గాథలోఁ బడియుండి
  దేశమాతకుఁ దాను । దాసుఁ డయ్యె

గీ. ప్రజలసుఖముకొఱకుఁ దాను । బ్రతినఁ బూని
యిడుమ లెన్నివచ్చినను దాఁ । బనుచునుండె
సత్యనారాయణుండు స । చ్చరితుఁ డితను
గంగినీడ్వంశచంద్రుండు । ఘనుఁ డితండు. 102

క. రామారాయనిసుతులును
దా ముండిరి భువిని దాత । తండ్రులకీర్తుల్
నీమంబునఁ గాపాడుచు
క్షేమంబును జెందివారు । శ్రీహరికరుణన్. 103

వ. వీరిలో నరసయ్య, 104

సీ. కుఱ్ఱవాండ్రను గూడి । గోలిగుండ్లాడుచుఁ
  దనగోలి గాదని । తగవులాడుఁ
జిన్నబాలురతోడఁ । జీట్లపేకాడియు
  ముక్కలెక్కువనుచుఁ । బిక్కిలాడు
హాస్యంబు లాడుచు । నల్లరి చేయును
  పిల్లలందఱఁ జేర్చి । పెళ్ళుమనుచుఁ

పెద్దలతోఁ బాటు । పెత్తనము వహించి
  తగవరిగా నుండి । తగవు దీర్చు

గీ. చిద్విలాసుఁడు నరసయ్య । చెప్పనేల
సమయమునకుఁ దగినటుల । సంచరించి
మాటలాడంగ నేర్చిన । మనుజుఁ డితని
చెంత నుండువారికిఁ గూడఁ । జింత బోవు. 105

క. అంగీకృత మగునడతయు
శృంగారము తొల్కుపల్కు । చెప్పఁగ నేలా
శృంగారపురుషుఁ డీతఁడు
సంగీతమునందు గండ్రి । సర్వజ్ఞుఁ డిలన్. 106

వ. రామారాయని సుతులలో వెంగన్న జ్యేష్ఠుండు. ఇతఁడు సత్యవ్రతుండును, ధైర్యసాహసాదిసద్గుణంబులు గలవాఁడునునై యుండెను. ఇతనికి, వీరరాజు గంగరాజు, సత్తిరాజు, రామారాయఁడు నను నల్వురు పుత్రులు గలరు. 107

గీ. రామరాయఁడు శంభయ్య । నామములను
జెందుపుత్రులిద్దఱఁ గాంచి । శ్రేష్ఠుఁ డగుచుఁ
బరగి వెంకటాద్రి యను స । ద్భాగ్యుఁ డుండెఁ
దాతతండ్రుల మించిన । తనయుఁ డగుచు. 108

గీ. రామరాయఁడు సుబ్రావు । నామధరులు
సుతులు వీరు వేంకట్రాయ । సుజనులకును

సత్పురుషు లనఁదగు వీరి । సమములు గలరె
పెద్దలయశము నిల్పుచుఁ । దద్దయుభువి
నందఱికి నుపకా రైరి । విందు లగుచు. 109

వ. శంభయ్య మిగుల సాధుజనుఁడు. ఇతనికి సుబ్బారావు
రామారాయఁడు నను నిర్వురుసుతులు గలరు. 110

క. గోవిందరావు సంతతి
ధీవరుఁ డొక్కండు నుండె । దేవునికరుణన్
భావింప నతఁడు సూర్యా
రా వనునామమును జెంది । రంజిలుచుండెన్. 111

కం. ధరఁ బందొమ్మిదివందల
నిరువదియాఱవశకమున । నీచంద్రికనున్
హరికరుణవలన వ్రాసితిఁ
గరివేల్పునకుఁ గృతినిచ్చి । కావ్యంబెల్లన్. 112

గద్య. ఇది శ్రీ సీతారామచంద్ర చరణారవిందమరంద తుందిలేందిందిరాయ మానమానస, రావిపాట్యన్వయ రాకాసుధాకర, రామరాయార్యపౌత్ర వెంగనార్య. సుపుత్ర, తాటిపాల్గోత్రపవిత్ర, బుచ్చమాంబా గర్భ శుక్తి ముక్తాఫల, విబుధజన విధేయ వీరాజు నామధేయ ప్రణీతంబైన గంగిసీద్వంశచంద్రిక యను ప్రబంధంబున మొదటిభాగము సర్వంబును సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.

END OF TITLE